# ★ చైనాగోడ ★

శ్రీ పులిపాక సత్యనారాయణ.

నలుగురూ కూడేరు.

పనిలేనిదర్జీ, కూరగాయలమిషతో సినిమా డబ్బులు జేబులోవేసుకున్న కుఱ్ఱాడు, నవారాటలో నష్టమే—అని తెలుసుకున్న పెద్దమనిషీ, వగైరాలు....

పోలీసుబదులు, స్టాండు నాక్రమించే జనం మాట సరేసరి. వాళ్ళ వ్యాపారమే అంత !

ఎవరైనా, ఏపనితోఉన్నా, వింతసంగతి వొచ్చేటప్పటికి, వాటన్నిటిని కట్టిపెట్టి, అదేమిటో చూద్దామని, కానివాళ్ళ ఆత్రుతని అనుసరించి ఆవింత ధనవిహీనంగా చూచేందుకు అందుబాటులో ఉండాలి. సహజంగా, దానికెవడైనా చావన్నా చావాలి.

పెండ్లాంతో పోట్లాణ్ణయినా పోట్లాడాలి.

బావిలోనుంచి శవాన్నైనా బయటికి తీయాలి.

అందుకే మనిషిబాధ మనిషికే ఆనందం—ఈవిషయం అనవసరంగా తేలిపోతుంది—తెప్పలాగా. మరి చూచేందుకు కళ్ళున్నంతవరకూ, వినేందుకు చెవులున్నంతవరకూ అంతే ! అందుకే చెవిటివాడు, గ్రుడ్డివాడూ అదృష్టవంతులని నేననేది. వాళ్ళు హింసా చూళ్ళేరూ, అహింస అంత కన్నానూ.

అసలు విషయానికొస్తే ఈ కూడికకి కారణం ఏముంది ?

మురుకాల్వలవనాచు. నారుపీచులాంటి దాడీ, కొలిమిలాంటికళ్ళు, బొగ్గుశరీరం (రాక్షసిబొగ్గు) గోచీ వస్త్రాల్తో నిండిన ఒక అనామకశరీరం మీదగా, కాఛేసి పరిగెత్తే బస్‌లాగా, బస్ పోయింది,

ఒస్ ! నేను సంస్కర్తని చెప్పుకునే డబ్బారాయుడు కార్లో పడుకోని, ఆ దృశ్యాన్నే ఖరాబ్ అని ప్రేల్తాడు.

బస్ దారి బస్‌ది, నిశ్చింతగా దౌడుతీసింది. ఎంతమందిని చూసిందో!

దానిసంగతెల్లా ఉన్నా, గుమికూడేరుగా వివిధరకాలైనజనం. నిలవదీసి ప్రశ్నిస్తే స్నానం చేస్తున్నప్పుడు సహితం పరాయిచూపుని వోర్చలేరు వాళ్ళంతా. మరి వాడు గాయాల్తో ఛస్తుంటే వీళ్ళందరూ వాణ్ణట్లా గోడలాగా చుడతారు. పెద్ద గోడలాగా—ప్రసిద్ధ చైనాగోడలాగా !

వాళ్ళనుమానాలు క్రొత్తవి. బహుపాతవి. ప్రపంచమే అంత. ప్రపంచం అంటే బోర్డు హైస్కూలు కుఱ్ఱవాడి ప్రైమ్‌ఉబిల్ అన్న మాట !

—వాడికి మనస్సుందీ? బాధని, కాంక్షనీ ఉన్నాయి వాడికి! ఎవతెనన్నా ప్రేమించాడు? నలుసైనా చాలు. కనీసం నాటకాన్నైనా చూశాడూ? రంకుల రాటన్నైనా ఎక్కాడూ?

పత్రికలమ్మే కుఱ్ఱాడు గామాలు:—మూడు దమ్మిడీల వ్యయంమీద, కించిత్ వ్యసనం మీద, పసుపునీళ్ళని త్యాగంచేశాడు,

తరువాత సంగతందరికీ తెలుసు—ఆస్పత్రిలో జేర్పించటం. కాని ఎవడు ఘంట కట్టటం ? బండిబాడుగ బుజాలమీద వ్రాలితే, మందులబిల్లు నెత్తిమీదపడితే— ?

దానికి, ఆ నోరులేని నాచుగడ్డానికి తెలిసిందాల్లా వొక్కటే. అంగుళం ప్రక్కగా వెళ్ళే హారన్ మ్రోతనివింటం, ఆకలికి యాచించటం

తా నివాళ—వాడికర్మం. విధి బలవ:తం చేసిందేమో—దానికోర్కెని కాస్తా నెరవేర్చాడు. ప్రాప్తముండాలంటారే. ఇంతకీ అదీ.

వాడిరంగు కారు !—ఆరొందల తొంభై మూడు నల్లకారు !

"దాని తస్సా గొయ్యా !!" పొగాకుపెదవి విరిచాడు సాయేబు.

కాని గాలిలో మేడ చైనాగోడలా జాస్తయింది.

వాడినాడు అట్లా దిక్కూ తికానా లేకుండా ఆ నడిబజార్లో పడున్నాడుగాని, వాణ్ణీ కొంతమంది కొలిచారు—ఈ విషయం ఆ చైనాగోడకెందుకు ? ఆ ఆరా తీయాల్సిన అవసరం వాళ్ళకేముంది ? వాళ్ళకి కావలిసిందిల్లా వారిమధ్య ఆ గాయాల శరీరం, మరి కాసేపు ఉండటం—తనివితీరా ఆదృశ్యాన్ని చూడటం. భూకాంపాన్ని బాంబులబావుల్ని ఎట్లాచూస్తారో యీ 'పెండస్ని' ఉన్నగోడలు, ఆవరణలు!

ఎదురుగ్గా ఉన్నాయి చూశా? వరసాగ్గా వొకటే రకంపాట, ప్రతిచోటా వినిపిస్తుంది. మరి దాన్లో కూడా సవాళ్ళేగా. అవతల వాడే మీటర్ తిప్పితే తనూ ఆ మీటరే తిప్పాలి.

వొకటేరకం జనం, పేముకుర్చీలమీద బైఠాయించారు—ఖానాసముల్తో, ఖారంతింటూ, ఖోడు సంగతొచ్చేటప్పటికి వంటవాళ్ళని తిడుతూ, నిమిషాల వత్యాసాల్లో స్పెన్సర్‌నుంచి సీస్పాల్ సీస్పాల్ తెప్పించి త్రాగుతూ, పగలు సంపాదించింది రాత్తిరి ధ్వంసంచేస్తూ; దువ్వని క్రాపులు! మరి...ఉఅరిగిపోరుటండి! బూర్జువాలంటే శాశ్వత అల్లుళ్ళుగాదండీ!

—వొకాయనింట్లో బంగారుసాలిగూ డుంది, ఎందుకో ఆయన చెయిచాపే అవిటికీ, దరిద్రుడికీ ధమ్మిడీవెయ్యడు. పైగా అంటారు—ఎక్కడోఉన్నాయి ఉద్యోగాలు....అని అంటారు. ఎవీ చూపించమను. దాంట్లోకూడా సవాళ్ళే ఆయను. సిపాయిల గుడిసెలదగ్గర అడదిఉన్నట్టే—ప్రస్తుతంలో వొక ఖాళీఉంటం!

ఈ హోటలుయజమాన్లమతా అంతావీణ్ణి, ఈ నాచుదాడీని—ఈ చంద్రమతిని కొలిచింది. కొలవటంలో మళ్ళీ అట్లా ఇట్లాకాదు—కావల్సినంత తినమని, భాండాలకి భాండాలు, పళ్ళేలకి పళ్ళేలూ, చేతికిచ్చింది. దేవాంశసంభూతుడంది!

వీడిగీతని చూపించారయ్యా—అడుగో వాడే! ఆ పేముకుర్చీలో, కాస్త సన్నంగా, (సన్నతనం దాక్షిణ్య క్షణమన్నట్లు!) ఉన్నాడే—ఆబజారు జాతకుడిచేతిలో అరరూపాయిపెట్టి మరీ తృప్తి చెందాడు.

అదంతా స్వార్ధమనా నీవనేది ? స్వార్ధంతోనే ఏవింతజరిగినా, ఏకథా కమామష్‌లు జరిగినా: కాని ఖామోష్!! ఏలంటే స్వార్ధం చచ్చింది, భయం హెచ్చింది. స్వార్ధంగా చలామణీఔతుంది ఆరెంటి కలగాపులగం. దానికితోడుగా సుకుమారత్వం, నీరసం పనిచేస్తున్నాయి.

—అదే ధ్వంసానికి, ఫులిస్త్రీకులు నాకే జన ఉత్పత్తికి కారణమౌతుంది.

లేకపోతే వీణ్ణి, అప్పుడు కొలిచినట్లు ఈనాడెందుకు కొలవరు? అసలు వొక నమ్మకం ఏడ్చింది! ఎందుకు నమ్మకాలు? ఆర్చేవా తీర్చేవా? పైగా వాటిని విరాటలోకంనుంచి తప్పించి—బైటికంటే, లేకి అవటం, హీనమవటం.

వెధవజనం....పాతభూమి....దారీతెంపూలేదు.

వీణ్ణి కొలిచారన్నా, వీడిచేతికి భాండాలకి భాండాలు తినమని యిచ్చారన్నా—కారణం? ఉండీ, ఎంపోతుండీ అనుకోని. దయ పుణ్యమని.

అంతకన్నా ముఖ్యమైన విషయం—వీడికి వాడడిగినంత ఇవ్వనిరోజు కాఫీ ఎవళ్ళూ త్రాగే వాళ్ళుగాదు. ఆ నమ్మకం ఈనాడు పనిచేయదేం?

అదే ఆ నాస్తికులధీమా! చచ్చినపాము కరుస్తుందా?

ఐనా అవి పకోడీలు, ఇడ్లెన్లు కాని ఏమన్నా వెండా? బంగారమా? కాగితమా? పదార్థంకావి!

ఇప్పుడు వాణ్ణి కనికరిస్తే ఖర్చయ్యేది డబ్బు. పకోడీలుగావు—బండిబాడుక్కీను, అస్పత్రిబిల్లుల కున్నూ,

నమ్మకంలోనేఉంది ఎదైనా. ఒక్కొక్కప్పుడు నమ్మకం ఏడిస్తే, కాటెయ్యని బల్లి కాటేసిన పామంతపని చేస్తుంది!

నల్లకారు చేసిన దురంతానికి ఎవ్వరూ చెయి చేసుకోలేదు ఇంకా.

నాచుగడ్డాం ధాహమంది.

మరో సోడాయేకాని—బండెక్కించటంగాని, ఆస్పత్రిలో జేర్పించటంగానిలేదు.

కిమ్మనాస్తి! ఖిమ్మనాస్తి! పెరుగుతూన్నగోడ బక్కరాయికి (మనిషికి) చలనంలేదు. దృశ్యాన్ని తముచూస్తే ఏమైనట్టు—దారినపోయే నాపకాణ్ణుంచి పావవరకు చూడాల్సిందే—మరి సంఘీభావం.

డబ్బుతో ఏపని కానినాడు సంఘీభావం నిమిషాల్లో రాదు :

నాచుగడ్డాం తలనుండి కుంకుమ నీళ్ళు నయగరా నీర్లా వస్తున్నాయ్.

మాట పడిపోతుతీది.

ఎవ్వరికీ జాలి కలగలేదు — చివరికి వీణ్ణి ఆధారం చేసుకొని, వీడిమీద పోలేరమ్మ మీద ఉంచినంత నమ్మకముంచి—వీడిచేతికి పదార్థాలిచ్చి తినమని లాభాలుతీసిన ఆహోటలుయజమాన్లయినా—వొక్కరూ పలకరు తొణకరు.

ఎద్రూగ్గాఉన్న ప్రదర్శనకు తగలపెట్టక పోతే నాటకం చూడకపోతే—అవంటే ఏమిటో ఎరగని ఒకదరిద్రుణ్ణి అపాయం నుంచి రక్షించ గూడదూ.

రుచుల్ని చంపుకోటం ఆత్మబలౌతుందేం ?

పోనీ, అట్లాగైనా, వాడు కనీసం బండిబాడుగ్గ ఇచ్చినవాడు; చేరడేసిముక్తిని పావలాతో కొనుక్కోవచ్చుగా !

అదంతా పుణ్యాలకి వెచ్చించేడబ్బా ?

పుణ్యాలకి వెచ్చించేది — మొన్నటికూడూ, నాలుగురోజుల క్రితం దారూగాని.

పాపం చెప్పాడొకాయన — ఒక విధంగా నాలుగు బజార్లూ తెలిసిన వొకసంస్కర్త.

"వీడివల్ల లాభాలు లాగారు. నిజాని కొస్తే వీడు మీ హోటల్లో ఒక్క ఇడ్డైనా ముట్టనిరోజు మీకింతనష్టం? దయాకూన్యులయ్యా మీరు"

"సింపతీకి హద్దుంది" ప్రతిహోటల్ యజమానీ జవాబిది—తలన్నా ఎత్తకుండా. ఎందుకెత్తుతారు—సమయానుకూలంగా, నాటకపుకిమ్మత్ లాగాగాని;

"ఏమిటి హద్దు? కుళ్ళినవీ, చెల్లనివీ, మాడువీ, పడనివీ తప్పితే ఇవ్వకూడదనా ధర్మసందేశం?"

—ఈమాటతో ఐసా, పైసా తేల్చుకున్న సంస్కర్త—తిరిగి గోడలో వొక రాయైనాడు.

ఎవ్వరికీ కలగని దయ పోలీసుల బాధ్యతయి తీరింది.

వాళ్ళ ఆలస్యానికైనా కారణం—మీదగా పోయిన 'వాడి'రంగుకారు వొక నాలుగంతస్థుల మేడ వాడిది.

"వాకట్" ఎవరో గొణుగుతున్నాను,

—మరే! కళ్ళుమూసుకో, ధర్మమూర్తివి.

వాడి నిష్క్రమణతో చైనాగోడ బ్రద్దలైంది. విచ్చినమైంది.

వాడి శాశ్వతనిష్క్రమణతోగాని, ధర్మాసుపత్రి విసుక్కోకుండా, శ్వాసవీల్వలేదు.

నాలుగు నిమిషాల్లో పోలీసు స్టాండు నిండుగా మారింది,

నాచుగడ్డాంనెత్తురు రేగే గాలికెగిరే ఇసుకతో....చొక్కావేసుకుంది.

ఆచోటే ఒకచోతా సోడాబండి నిలిపాడు,

మర్నాడొక కాఫీక్లబ్లో ఖూనీ జరిగితే—మేనేజర్ని అరెస్టుచేశారు.

---

# వింత భావం

శ్రీ కొలను బ్రహ్మానందరావు.

---

జీవితానికి అవసరమైన స్త్రీని ఎన్నుకునేరోజు. అసలెందుకెన్నుకోవాలో! చూస్తేనే సరిపోయిందా ? బజార్లో కొనే ప్రతి వస్తువుని రుచిచూడందే కొనంకదా ! మరి జీవితం పొడవునావుండే ఈ ఎన్నికలో ఊరికినే చూసినంతమాత్రాన సరిపోతుందా ?

ఆ అమ్మాయిని చూస్నేప్పటికి కళ్ళు జిగేల్మన్నాయి.

'ఏం చదువుతున్నావమ్మాయ్' అన్నాడు నాతో వచ్చినాయన.

'ఫోర్తుఫారం....' ఆ గొంతుకలో సప్తస్వరాలు పలికినయ్.

'సంగీతపాడతావే' అన్నాడు.

'పలుకవదేమి—నా—దైవమ్మా....' వెధవ సినిమాపాటలు కాకుండా—చక్కనిది పాడినందుకు ఆయన సంతోషించాడు.

ఆపాటకు నేను మరో ప్రపంచంలో విహరించా....

ఆ పాటలో ఎంతహాయిఉంది. నాబడలికంతా మరపింపజేసింది ఆపాట ! అలా నారదుడుకయినా....తుంబురుడుకైనా చేతనవుతుందా ?

మాధుర్యమైనకంఠం ! ఆ కంఠం తేనెలొలుకుతూ ఉంటుంది. చూస్తుంటే అనేక ఆలోచనలు బయల్దేరినయ్ ! ఇలాంటివారికి పెళ్ళిచేసి ఎందుకు పాడుచేస్తుంది సంఘం ! ఆమెను ఒక పురుషుడిదగ్గర జేర్చి, బానిసగా తయారుచేసి, శరీరసౌకుమార్యాన్ని పాడుచేయాల్సిందే ?

గులాబిపుష్పం చెట్టునేవుంటే ఎంత ఆనందంగా ఉంటుంది ? మనంకోస్తే, వాసనచూసిపారేస్తే వాడిపోయేదేగా? అదే చెట్టునుంటే ఎంతమందికి ఆనందాన్నిస్తుంది ! స్వార్థంకోసం ఒకడుకోస్తే మిగతావారిఆనందం ఏంకాను ?....

మేమిద్దరం రోడ్డునపడ్డాం....

"ఏంరా ! పిల్ల నచ్చిందా"

"ఆపిల్ల నచ్చకపోతే లోకంలో ఇంకెవరు నచ్చుతారు ?"

"అయితే రైటు....లగ్నం పెట్టుకోడమే ఆలస్యం...."

"అంటే....మా యిద్దరికీ ఇప్పుడే పెళ్ళిచేస్తున్నట్టున్నావ్ !....ఆపిల్లను చెల్లెలుగా భావించాల్సిందేగాని....భార్యగా చేసుకుని....ఆమె సౌకుమార్యాన్ని నాచేతులా రా పాడుచేయలేను...." అన్నా....